# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

హైదరాబాద్ HYDERABAD

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 26.5.2025

పేజీలు: 10+4 Pages: 10+4

సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 351

వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


సోమవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-45. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి పగలు 12-11 వరకు. నక్షత్రం: భరణి ఉదయం 8-23 వరకు, తదుపరి కృత్తిక తెల్లవారుజామున 5-32 వరకు. వర్జ్యం: సాయంత్రం 6-56 నుంచి రాత్రి 8-21 వరకు. రాహుకాలం: ఉదయం 7-20 నుంచి ఉదయం 8-57 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-39 నుంచి పగలు 1-31 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-15 నుంచి సాయంత్రం 4-07 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-25 నుంచి మర్నాడు ఉదయం 6-50 వరకు. శనైశ్చర జయంతి.




## ఏఐ సవాల్‌కు సిద్ధం కండి

వచ్చే ఐదేండ్లలో మరిన్ని ఉద్యోగాలకు కృత్రిమ మేధ దెబ్బ

గూగుల్ 'డీప్‌మైండ్' సీఈవో హస్సాబిస్

› 6



## నైరుతి వచ్చేస్తోంది!

లక్షద్వీప్, కేరళ, కర్ణాటక, తమిళనాడులో విస్తరణ

రెండ్రోజుల్లో గోవా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోకి..

రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

› 10




# చౌమహల్లా విందులోనే మిస్ బిహేవ్?

### స్పాన్సర్ల కోసం గేట్లెత్తిన నిర్వాహకులు.. అక్కడే కొందరి అనుచిత ప్రవర్తన?.. మ్యాగీ ఆరోపణలతో వెలుగులోకి!

- 'మింగిల్' కావాలంటూ సుందరీమణులకు ఓ అధికారి సూచన
- ఒక్కో టేబుల్‌కు ఆరుగురు అతిథులు.. ఇద్దరేసి కంటెస్టెంట్లు!
- షెడ్యూల్‌లో లేని కార్యక్రమాల నిర్వహణపై అనుమానాలు
- ముగ్గురు మహిళా పోలీస్ అధికారులతో అంతర్గత విచారణ!
- 'మిస్ ఇంగ్లండ్' కూర్చున్న టేబుల్ వద్ద ఏం జరిగిందని ఆరా
- ప్రాథమిక నివేదిక అందజేత.. ధ్రువీకరించని ప్రభుత్వ వర్గాలు

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 25 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల్లో తాను ఎదుర్కొన్న చేదు అనుభవాలపై మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణల తర్వాత కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పోటీల నిర్వహణకు స్పాన్సర్లను వెతికేపనిలో భాగంగా చౌమహల్లా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన విందు సందర్భంగా అతిథులు వ్యవహరించిన తీరే ఈ వివాదానికి మూల కారణంగా కనిపిస్తున్నది. మిస్ వరల్డ్ పోటీలకు రూ.54 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయగా, రూ.27 కోట్లు ప్రభుత్వం, మరో 27 కోట్లు మిస్‌వరల్డ్ పోటీలను నిర్వహించే సంస్థ ఖర్చు పెట్టేలా ఒప్పందం చేసుకున్నారు. పోటీలకు అయ్యే ఖర్చును స్పాన్సర్ల ద్వారా సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావించింది. ఇందుకోసం సీనియర్ ఐఏఎస్ అధికారి అధ్యక్షతన కమిటీ నియమించింది. ప్రభుత్వం తరఫున స్పాన్సర్‌షిప్‌ను ఆహ్వానించారు. స్పాన్సర్ చేయడానికి కొన్ని వాణిజ్య › 3వ పేజీలో




## మహిళలను గౌరవించే గడ్డమీదే అవమానమా?

మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో ప్రపంచదేశాల్లో మసకబారిన తెలంగాణ పరువు

నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

త్వరలోనే హెచ్చార్సీకి ఫిర్యాదు చేస్తాం

ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

› 3

# ఏపీలో మూలమూలకూ గోదావరి..

తెలంగాణను ఎండబెట్టి.. గోదారిని కొల్లగొట్టి! 6

> తెలంగాణ నోట్లో మట్టికొడుతూ.. పోలవరం ప్రాజెక్టు కుడి ఎడమల దగా

# తెలంగాణ మళ్లీ ఎడారి!

### పెన్నా బేసిన్‌లో 150 టీఎంసీలతో మరో రిజర్వాయర్.. సోమశిల దాకా తరలించే ప్లాన్



- పెన్నాపై ఇప్పటికే 350 టీఎంసీల కెపాసిటీతో 42 రిజర్వాయర్లు
- ఇప్పుడు 150 టీఎంసీల సామర్థ్యంతో మరో రిజర్వాయర్ తెరపైకి
- పల్నాడులోని బొల్లాపల్లి వద్ద నిర్మాణం.. చకచకా సర్వే పనులు
- పేరుకే బనకచర్ల!.. తెరవెనక సోమశిలకూ టీఎంసీని తరలించే ప్లాన్
- మొత్తంగా గోదావరిని పెన్నాకు.. ఆపై కావేరికి మళ్లించేందుకు స్కెచ్
- నాగార్జునసాగర్ కుడికాలువ నుంచీ ఏపీ జలదోపిడీకి మరోమార్గం
- ఇప్పటికే పెన్నా బేసిన్‌కు తరలుతున్న తుంగభద్ర, కృష్ణా జలాలు
- జీబీ లింక్ పూర్తయితే గోదావరి జలాలు సైతం అటువైపే మళ్లింపు

*'జీబీ లింక్ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి జలాలను బనకచర్లకు మళ్లిస్తే ఆంధ్రప్రదేశ్‌కు అదొక పెద్ద గేమ్ చేంజర్'.. ఏపీ సీఎం చంద్రబాబు పదేపదే చెప్తున్న మాట ఇది.*

*ఆయన చెప్తున్నట్టుగానే జీబీ లింక్ పూర్తయితే ఏపీలోని మూలమూలకూ గోదావరి పరవళ్లు తొక్కుతుంది. అందుకు అవసరమైన కెనాల్ నెట్‌వర్క్ ఇప్పటికే సిద్ధంగా ఉన్నది. మరి తెలంగాణ సం'గతేంది'?*

*జీబీ లింక్‌తో గోదావరి కృష్ణాను దాటి, పెన్నాను ముద్దాడి అక్కడి నుంచి కావేరిని కలుస్తుంది. అదే జరిగితే కృష్ణా జలాల్లో ఇప్పటికే మోసపోయి గోసపడుతున్న తెలంగాణ.. ఇకపై గోదావరిజలాల్లోనూ నిండా మునుగుతుంది.*

*జల హక్కులన్నీ కోల్పోయి తెలంగాణ ఎడారిగా మిగిలే ప్రమాదం పొంచి ఉన్నది. గోదావరిని చెరబట్టే ఏపీ ప్రణాళికలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఊతమిస్తుండగా, రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు మౌనంగా చూస్తున్నది.*

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ): ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.80 వేల కోట్లతో గోదావరి- బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపట్టనున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టులో భాగంగా 200 టీఎంసీల గోదావరి జలాలను తొలుత పోలవరం డ్యామ్ నుంచి కుడి కాలువ ద్వారా ప్రకాశం బరాజ్‌కు తరలిస్తారు. అక్కడి నుంచి జలాలను కొత్తగా నిర్మించనున్న బొల్లాపల్లి రిజర్వాయర్‌కు, ఆపై బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కి మళ్లిస్తారు. ఇదీ క్లుప్తంగా జీబీ లింక్ ప్రాజెక్టు ప్రణాళికని ఏపీ చెప్తున్నది. కానీ బనకచర్లకు జలాలను తరలిస్తే ఇప్పటికే పెన్నా బేసిన్‌లో ఏపీ నిర్మించిన అన్ని ప్రాజెక్టులకు, రిజర్వాయర్లకు జలాలను తరలించవచ్చు. అక్కడి నుంచి తమిళనాడులోని కావేరి నదికి సైతం మళ్లించవచ్చు. ఇప్పటికే అందుకు సంబంధించిన కెనాల్ నెట్‌వర్క్ మొత్తం సిద్ధంగా ఉన్నది. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్, బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి ఇప్పటికే కృష్ణా జలాలను అక్రమంగా తరలిస్తున్న ప్రతీ ఏపీ ప్రాజెక్టుకు రాబోయే రోజుల్లో గోదావరి జలాలను కూడా మళ్లించనున్నారు. 2004లో ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెలంగాణకు తీరని ద్రోహం తలపెట్టారు. కృష్ణా బేసిన్ › 2వ పేజీలో



ఆదివారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్. వేదికపై ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

# బనకచర్లపై 'చలో ఢిల్లీ'

### కేంద్రప్రభుత్వ ద్వంద్వనీతిని ఎండగడతాం.. బీఆర్ఎస్ హెచ్చరిక

- 200 టీఎంసీల గోదావరి జలాలు ఏపీకి తరలిస్తే ఊరుకోబోం
- జీబీ లింక్ కుట్రను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవట్లేదు?
- ఉమ్మడి పాలనలో, నేటి కాంగ్రెస్ పాలనలో మళ్లీ జలదోపిడీ
- అఖిలపక్ష సమావేశం పెట్టాలి.. ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించాలి
- బనకచర్లను వ్యతిరేకిస్తున్నట్టు తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి
- పోలవరం, బనకచర్లకు చెరో 80 వేల కోట్ల కేంద్ర నిధులా?
- ఇందులో ఒక్కశాతమైనా తెలంగాణ ప్రాజెక్టులకు ఇచ్చారా?
- కిషన్‌రెడ్డి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి బనకచర్లను ఆపించాలి: హరీశ్

*కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో రాష్ట్రానికి రూపాయి కూడా కేటాయించలేదని, నీతి ఆయోగ్ సమావేశాన్ని వ్యతిరేకిస్తామని అసెంబ్లీలో చెప్పిన రేవంత్‌రెడ్డి.. నిన్న అందరికంటే ముందే ఎందుకు వెళ్లారు? బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని ప్రధానితో మాట్లాడుతారనుకున్నం. కానీ ఆయనేమీ మాట్లాడలేదు. -హరీశ్*

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ): నాడు నీళ్ల కోసం బీఆర్ఎస్ పోరాడిందని, తెచ్చుకున్న తెలంగాణలో 200 టీఎంసీల నీళ్లను అప్పనంగా ఏపీకి తరలిస్తే ఊరుకోబోమని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ అనుమతితో › 2వ పేజీలో

## జూన్ 2 లోపు తేల్చకపోతే సమ్మె తథ్యం

ఆర్టీసీలో ఔట్‌సోర్సింగ్ నియామకాలు ఆపండి

కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిందే

యాజమాన్యానికి ఆర్టీసీ కార్మిక జేఏసీ హెచ్చరిక

› 2

## అడ్మిషన్ల వేళాయె.. అనుమతులు రావాయె

ఇప్పటివరకు కేవలం 25% కాలేజీల అఫిలియేషన్లు పూర్తి

ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు సమీపిస్తున్న గడువు

ప్రైవేట్ కాలేజీల ఇష్టారాజ్యం

› 5


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 70 | 120 | 206 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 142 | 234 |

Conditions Apply

Issued in the interest of consumers


• మళ్లీ కూలిన ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ రూఫ్



*దేశ రాజధానిలోని విమానాశ్రయానికే రక్షణ లేకుండా పోయింది. నిరుడు వర్షానికి పైకప్పు కూలి ఒకరు మృతిచెందిన ఘటనను మరువకముందే ఢిల్లీ విమానాశ్రయంలో మళ్లీ అలాంటి భయానక ఘటనే పునరావృతమైంది. ఈసారి ఎయిర్‌పోర్టు టర్మినల్-1లోని పైకప్పు కూలింది. ఆదివారం కురిసిన వర్షానికి ఈ ఘటన జరిగిందని విమానాశ్రయ వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదంతోపాటు ఈదురుగాలుల ప్రభావంతో ఢిల్లీకి రావాల్సిన 49 విమానాలను దారి మళ్లించారు.*

# ప్రతిష్ఠాత్మకంగా డాలస్ సభ

- తెలంగాణ కళలు, సాంస్కృతిక వైభవం చాటిచెప్పేలా వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నాం
- బీఆర్ఎస్ సభపై యూఎస్ అంతటా ఆసక్తి
- తొలిరోజే వాట్సాప్ ద్వారా 5 వేల రిజిస్ట్రేషన్లు
- విదేశాల్లో నిర్వహిస్తున్న మొదటి పెద్ద సభ ఇదే
- ఇతర దేశాల్లోనూ రజతోత్సవాలు నిర్వహిస్తాం

'నమస్తే తెలంగాణ'తో బీఆర్ఎస్ ఎన్నారై గ్లోబల్ సెల్ కో-ఆర్డినేటర్ మహేశ్ బిగాల



> బీఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమాలను సంవత్సరం పొడవునా నిర్వహించాలని అనుకున్నాం. అందులో మొదటిది డాలస్. తరువాత లండన్‌లో, సౌత్ ఆఫ్రికాలో, గల్ఫ్‌లో, మలేషియా ఇలా పలు ప్రాంతాల్లో నిర్వహిస్తాం.

› 3

# ఎరువుల్లేవ్.. విత్తనాల్లేవ్

- కావాల్సిన యూరియా 4 లక్షల టన్నులు అందుబాటులో ఉన్నది 1.7 లక్షల టన్నులే
- అవసరమైన 2.4 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లకు సిద్ధంగా ఉన్నవి 40 లక్షల ప్యాకెట్లే
- పచ్చిరొట్ట విత్తనాలదీ అదే పరిస్థితి
- సీజన్ ముందుకు రావడంతో విత్తనాలు, ఎరువుల కోసం రైతుల ఎదురుచూపులు



హైదరాబాద్, మే 25(నమస్తే తెలంగాణ): తొలకరి చినుకు ముందే పలకరించడంతో రైతులు వ్యవసాయ పనులు మొదలుపెడుతున్నారు. అయితే, ఈ సీజన్‌కు అవసరమైన ఎరువులు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడంలో వ్యవసాయ శాఖ విఫలమైందనే విమర్శలొస్తున్నాయి. రాష్ట్ర అవసరాలకు తగినంత స్థాయిలో ఎరువులు, విత్తనాలు ప్రస్తుతానికి › 5వ పేజీలో



అక్రమ కేసుల్ని నిరసిస్తూ మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి ఎస్పీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# అక్రమ కేసులపై బీఆర్ఎస్ నిరసన

- ఇద్దరు కార్యకర్తలను నిర్బంధించిన పోలీసులు
- నిరసనగా పెద్దమందడిలో పార్టీ శ్రేణుల ఆందోళన
- బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ

› 3